కర్నూలు | నంద్యాల
వార్త
15 నవంబర్, 2023 బుధవారం పేజీలు 4

# సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు..!



**కొత్తపల్లి, నవంబర్14, ప్రభాతవార్త :** సప్తనదుల సంగమేశ్వర క్షేత్రంలో కార్తిక మాసం మొదటి రోజు మంగళవారం సంగమేశ్వరం ఎగువ పుష్కర ఘాట్ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ఉమామహేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తికమాసం రెండవ సోమవారం కార్తిక పౌర్ణమి నాటికి దిగువ సంగమేశ్వర ఆలయం బయటపడే అవకాశం ఉందన్నారు. కృష్ణాజలాలు 837 అడుగులకు చేరితే ఆలయం పూర్తిస్థాయిలో శుభ్రపరిచి కార్తికమాస పూజలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

**సంగమేశ్వరంలో స్వల్పంగా పెరిగిన కృష్ణ జలాలు :** సప్తనదుల సంగమేశ్వరంలో స్వల్పంగా కృష్ణజలాలు పెరిగాయి. ఎగువనుంచి శ్రీశైలజలాశయానికి స్వల్పంగా



జలాలువస్తుండటంతో సోమవారం 841.50 అడుగులకు ఉన్నా నీటిమట్టం మంగళవారం సాయంత్రానికి 841.60 అడుగులకు చేరడంతో గర్భాలయంలో స్వల్పంగా జలాలు పెరిగాయి.

## ఎండిపోతున్న పంటలకు.. నీరు అందించండి..!

**- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**

**నంద్యాల, నవంబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అద్వర్యంలో 500 మందికి పైగా రైతులు తమ పంట పొలాలకు కెసి కెనాల్, తెలుగుగంగ పరిదిలోని లక్షలాది పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని ఆళ్లగడ్డ నుండి శిరివెళ్ల మీదుగా పాదయాత్రగా నంద్యాల జిల్లా కలెక్టరు కార్యాలయం చేరుకొని జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సమూన్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసంరద్భంగా మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే కీ.శే. భూమా నాగిరెడ్డి అద్వర్యంలో పంటలు ఎండిపోతున్న సమయంలో పుష్కలంగా రైతులకు సాగునీరు అందించి బ్రహ్మాండంగా పంటలు పండించారని కానీ నేడు వైసీపీ ప్రభుత్వంలో నాయకులు నిద్రపోతున్నారని త్వరలో వారిని నిద్రలేపే రోజులు దగ్గరపడ్డాయని వైసీపీ నాయకులు చేతకాక నీరు అందించలేక లక్షలాది ఎకరాలు ఎండిపోతున్నా నీరు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని వైసీపీ నాయకులను విమర్శించారు.



# కార్తిక వైభవంతో.. పులకించిన శ్రీశైల గిరులు..!

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం కార్తిక వైభవంతో భక్తిపారవశ్యంతో శ్రీశైల గిరులు పులకించినాయి. ఎక్కడ చూసిన ఓంకార నాధంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది. క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు బక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు. భక్తులు వేకుజాముననే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగాదర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు. క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు.



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్14, ప్రభాతవార్త :** దర్శనం ఏర్పాట్లు:-కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తిక సోమవారపు రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. సిబ్బందికి ప్రత్యేక విధులు:'- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. కార్యనిర్వహణాదికారి పెద్దిరాజు ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను, ఆర్జిత క్యూలైన్లు ఆలయ ప్రాంగాణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:** కాగా భక్తుల రద్దిని దృష్టిలో పెట్టుకోని వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి. అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి.

ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. ఈ రద్దిరోజులలో సామూహిక అభిషేక సేవాకర్తలకు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. రెండు విడతలుగా ఆర్జిత చండీ హోమము మరియు రుద్రహోమం జరిపించ బడుతున్నాయి. గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి. కాగా సాధారణ రోజులలో రోజుకు నాలుగు విడతలు స్వామివారి స్పర్శదర్శనానికి వీలు కల్పించబడింది. శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు కెవలం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయి.

**కార్తికదీపోత్సవం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**లడ్డుప్రసాదాలు:** కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యా లో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి.

**పుష్కరిణీ వద్ద లక్షదీపార్చన మరియు పుష్కరిణీ హారతి:** కార్తిక సోమవారాలలో మరియు పౌర్ణమి రోజున పుష్కరిణీ వద్ద లక్షదీపోత్సవం మరియు పుష్కరిణీ హారతి కార్యక్రమాలు నిర్వహించ బడనున్నాయి.





**పుణ్యనదీహారతీ:** కార్తియ పౌర్ణమి నవం బర్ 27 వ తేది అయినప్పటికి ఆ ముందు రోజు అనగా 26వ తేది ఆదివారం రోజుననే ప్రధోశకాలంలో (సాయంకాలానికి)పౌర్ణమి గడియలు రావడం జరిగింది. అందుకే 26వ తేది సాయంకాలానే కృష్ణవేణి నదిమతల్లికి పుణ్యన దీహరతి జరిపి ంచబడుతుంది.



## టిడిపి ప్రభుత్వాన్నే.. ప్రజలు కోరుకుంటున్నారు

**- కర్నూలు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జీ టీజీ భరత్**

**కర్నూలు న్యూసిటి, నవంబరు 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కర్నూలు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. టిడిపి వస్తే ప్రజలపై పడుతున్న భారం తగ్గి కుటుంబ అదాయం పెరుగుతుందని ప్రజల నిర్ణయానికి వచ్చినట్లు ఆయన అన్నారు. నగరంలోని 42వ వార్డు పరిధిలో చల్లా వారి వీధిలో ఆయన బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. వీధుల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడిపి విడుదల చేసి మీని మేనిఫెస్టోను చూపిస్తు సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు వలి, చంద్రశేఖర్, హరి, తిమ్మారెడ్డి, రామకృష్ణ, దిలీఫ్, షాషావలి, సత్యారెడ్డి, రంజీత్, శేషు, అయ్యన్న సురేఖ, తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమలకు సకాలంలో అనుమతులివ్వాలి - కలెక్టర్

**కర్నూలు, నవంబరు 14, ప్రభాతవార్త :** పరిశ్రమలకు సంబంధించి వివిధ శాఖల అనుమతులను నిర్ణీత కాల వ్యవధి లోపు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేది నుంచి ఇప్పటి వరకు కొత్త పరిశ్రమలకు, ఇప్పటికే ఉన్న పరిశ్రమలకు రెన్యువల్స్ కు సంబంధించి 117 అర్జీలు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చాయని, వీటిలో 108 అర్జీలను ఆమోదించడం జరిగిందన్నారు. ఒకవేళ వచ్చిన



దరఖాస్తుకు అర్హత లేక తిరస్కరించిన పక్షంలో, తిరస్కరించడానికి గల కారణాన్ని అర్జీదారునికి స్పష్టంగా తెలియ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉద్యమ్ పోర్టల్లో ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని, అలా చేసుకోలేని వారు గ్రామ, వార్డ్ సచివాలయాల ద్వారా త్వరలో నిర్వహించనున్న సమగ్ర పరిశ్రమ సర్వే ద్వారా తప్పనిసరిగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా 2023-24వ సంవత్సరంలో టార్గెట్ పెంచాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు 86 వరకు అనుమతులు మంజూరు కాగా వాటిలో 29 పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్ట్ ఆచరణ సాధ్యం కాదు, అభ్యర్థికి ఆసక్తి లేదు, అభ్యర్థి హాజరు కాలేదు వంటి కారణాలతో దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని, పిఎంఈజిపి మార్గనిర్దేశాల ప్రకారం ఈ కారణాలతో దరఖాస్తును తిరస్కరించే అవకాశం లేదని అన్ని బ్యాంకులకు సూచిస్తూ లేఖలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల జిఎం ఎన్ఎస్ఆర్సిఎం ప్రసాద్, ఆర్డీఓ హరిప్రసాద్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ.నారాయణ రెడ్డి, డిటిసి శ్రీధర్, డిపిఓ నాగరాజు నాయుడు, ఏపిఎంఐపి పిడి ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపిఐఐసి జెడ్ఎం సోమశేఖర్ రెడ్డి, చేనేత సహాయ సంచాలకులు హరిప్రసాద్, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఐ.విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని.. సర్వనాశం చేసిన సైకో ప్రభుత్వం..!

**- డోన్ నియోజకవర్గ టీపీడీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి**



**బేతంచెర్ల, నవంబం14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వర్షాధారంతో కొనసా గించే వ్యవసాయ రంగాన్ని సైకో జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కోటపేట నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికశాతం వర్షాల పైనే వ్యవసాయం కొనసాగుతుందని అయితే సరైన వర్షాలుపడక రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నా సైకో జగన్ ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడంతో ఈ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. అరకొర పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించక పోవడంతో రైతులు పక్క రా ష్ట్రా లకు వెళ్లి పంటదిగుబడులను అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పనులు కోల్పోయిన నగర పంచాయతీ మహిళలకు పనులు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. అలాగే గతంలో 5వేల ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వస్తే 20వేల ఇళ్ల పట్టాలను ఇచ్చి తీరుతామని ఆయన అన్నారు. అనంతరం సూపర్‌సిక్స్ లోని అంశాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్‌సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి ఉన్నం సుధాకర్, కాకర్ల తిరుమలేష్ చౌదరి, బీసీసెల్ కార్యదర్శి లోకేష్ గౌడ్, బీమారెడ్డి, రూబెన్, కౌన్సిలర్ రామగోపాల్, బుగ్గానిపల్లె రమేష్, వంశీకృష్ణ, ఫయాజ్, మాజీ ఎంపిటిసి జాకీరుల్లా బేగ్, రామ్మూర్తి, గూటం శివ, రామనాయుడు, నంద్యాల మధు, మోహన్ గౌడ్, దస్తగిరి, ఆవుల రామకృష్ణ, కానాల అంజి, మధులో కేశ్వరరెడ్డి, అధిక సంఖ్యలో నాయ కులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీమఠంలో ఘనంగా.. బలి పాడ్యమి వేడుకలు..!

- మూలరాములకు అభిషేకం చేసిన పీఠాధిపతి
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, నవంబర్ 14, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో బలిపాడ్యమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువ జామునుండే సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనాకాభిషేకం, పల్లకిసేవ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిమూల బృందావనానికి మహా అభిషేకం చేశారు. ఈ మహా అభిషేకం సంవత్సరంలో శ్రీరామ నవమి పర్వదినం అదివిధంగా బలిపాడ్యమి రోజున నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు పీఠాధిపతి అనుగ్రహ సందేశం ఇచ్చారు. పీఠాధిపతి బలిపాడ్యమి ప్రత్యేకతను భక్తులకు తెలియ జేశారు. ఈ వేడుకల్లో ఏపినుండే కాక తెలం గాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి ఫల, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపినరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాస రాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ బస్సుయాత్రకు విస్తృత ఏర్పాట్లు - ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, నవంబం14, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలో ఈనెల 22వ తేదిన వైఎస్సార్ సామాజిక సాధికారిక బస్సుయాత్ర నిర్వహించనున్నట్లు బనగా నపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే ఈ మేరకు బస్సుయాత్ర రూట్‌మ్యాప్‌ను వైసీపీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 22వ తేదిన వైఎస్సార్ సామాజిక సాధికారిక బస్సుయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే బనగానపల్లె పట్ట ణంలో బస్సుయాత్ర రూట్‌మ్యాప్‌ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు సంక్షేమ పథకాలు కులాలకు, మతాలకు అతీతంగా అందించడం జరిగి ందని తెలిపారు. ఈ బస్సుయాత్రలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వివరించడానికి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక బస్సుయాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, పాతపాడు శివశంకర్‌రెడ్డి, యాగంటిపల్లె శివరామిరెడ్డి, చిన్నస్వామి, కిషోర్, నీలి శ్రీనివాసులు, సోషల్ మీడియా చంద్రమౌళి, ఆటో యూనియన్ సభ్యులు ఆంధ్ర బాషా, లియాఖత్, ఎస్ఐ పి.రామిరెడ్డి పాల్గొన్నారు.

## నంద్యాల సబ్‌జైల్లో.. ఖైది మృతి

**కర్నూలు అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త:** విశాఖపట్నం నర్సీపట్నం తాలూక ఎం కొత్తపట్నం గ్రామానికి చెందిన కుర్ర వెంకటరమణ (55) ఇతను నంద్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈనెల 11వ తేదిన ఆయనకు గుండె పోటు రావడంతో కర్నూలు జనరల్ అసుపత్రికి తరలించారు. ఇక్కడ ఐసియులో చికిత్స అందించారు. కోలు కోలేక సోమవారం రాత్రి మృతిచెందాడు. సమాచారం మేరకు అతని భార్య కర్నూలు జనరల్ అసుపత్రికి చేరు కు న్నారు. నం ద్యాల ఆర్డీఓ, నం ద్యాల టూ టౌన్ సిఐల అధ్వర్యం లో పోస్టుమార్టం చేయనున్నారు.



# భగీరథ ప్రయత్నానికి ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి కృషి..

- కోసిగివాసులకు పట్టనున్న మహర్దశ.. దాహార్తి నుండి విముక్తి..
- తనయుడు ఇచ్చిన మాటను నిలుపుకున్న ఎంఎల్ఏ..
- కోసిగికి తాగునీరు సరఫరాకై ట్రయిల్ రన్ విజయవంతం.. .

**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త** ఎన్నో ఏళ్ల కోసిగి ప్రజలు కన్న కలలు నేడు సాకారం కానున్నాయి.. ప్రతి నిత్యం దాహార్తితో కొట్టుమిట్టాడుతున్న కోసిగి ప్రజలకు ఇక దాహార్తి నుండి పూర్తిగా విముక్తి కలుగనుంది.. ముఖ్యంగా కోసిగి రైతాంగానికి పులికనుమ నుండి సాగునీరు అందకపోవడంతో ఎంతో వేదనతో కుమిలిపోయారు.. అది కాస్తా నేడు తీరనుంది.. 2019 ఎన్నికల్లో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తనయుడు దరణీధర్‌రెడ్డి కోసిగి ప్రజలకు, రైతులకు తన తండ్రిని గెలిపిస్తే పులికనుమ నుండి కోసిగికి సాగు, తాగునీరు అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది..ఇందులో భాగంగా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిలతో కలసి ఈ సమస్యను సియం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి అపరభగీరధుడుగా మారి సియంతో ఈ పథకాన్ని మంజూరు చేయించుకున్నారు.. దీంతో రూ.5.60కోట్ల నిధులను మంజూరు చేయించుకుని డిపిఆర్‌ను సిద్దం చేసుకుని ఈ బృహత్తర ప్రణాళికను అమలు చేసేందుకు ఎంఎల్ఏ తనవంతు కృషి చేయడం జరిగింది.. కాగా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెట్టన్నగౌడ్, ఎంపీపీ లవకుశ ఈరన్నలతో కలసి మురళీమోహన్‌రెడ్డి కోసిగి సమీపంలోని పులికనుమ చెరువుకు పంపింగ్ చేసే పైపు లైన్ల నుండి వచ్చిన తాగునీటి పంపింగ్ లైన్లను ట్రయిల్ రన్ చేసారు..ఈ పంపింగ్ నుండి కోసిగిలోని భూగేని చెరువుకు నీటి సరఫరా చేసి అక్కడి నుండి గ్రామానికి అందించడం జరుగుతుంది.. దీంతో కోసిగి ప్రజల చిరకాల వాంఛ పులికనుమ నుండి తమ ప్రాంతానికి సాగు, తాగునీరు రావాలని పట్టుపట్టిన నేపథ్యంలో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఈ భగీరథ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.,. పులికనుమ పంపింగ్ పైప్‌లైన్ నుండి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి దాదాపు 20 క్యూసెక్కుల నీటి వినియోగానికి రెండున్నర అడుగుల పైప్‌లైన్ ద్వారా కోసిగి ప్రాంతంలోని నాకన్న చెరువు నింపి, అక్కడి నుండి నేలకోసిగి, పెండేకల్లు పొలాలకు సంబందించి 2వేల 8 వందల ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు.. ఈ ట్రయిల్ రన్ విజయవంతం కావడంతో వైకాపా నాయకులు, కార్యకర్తలు సంతోషాలతో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, తనయుడు ధరణీధర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డు సభ్యులు బుల్లి నరసింహులు, మేజరు గ్రామ సర్పంచ్ అయ్యమ్మ, సీనియర్ నాయకులు మాణిక్యరాజు, హాజీ ఉస్మాన్, యువనాయకులు జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, వీరస్వామి, హోళగుంద కోసిగయ్య, జంపాపురం బసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## శాసన సభ్యుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నీటి సంక్షోభం



**ఆళ్లగడ్డ, నవంబరు 14, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ శాసన సభ్యులకు రైతుల పట్ల ముందు చూపు లేకపోవడం, నిర్లక్ష్యం అవగాహన రాహిత్యం వల్ల నియోజకవర్గంఓలోని రైతులు తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొ వడం జరుగుతుందని ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి అరోపించారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి కెసి కెనాల్, తెలుగు గంగ కాలువలు ఉన్నప్పటికి వర్షాభావ పరిస్థితి వల్ల రైతులు చాల ఇబ్బంది పంటలు కూడ ఎండిపోయే పరిస్థితి వచ్చిందని కనీసం అరుతడి పంటలు కూడ పట్టించుకోలేని దుస్థితిలో ఉందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శ్రీశైలం ప్రాజెక్టులో ఉన్న నీటిని కూడ వాడుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఒకేసారి అందరికి నీరు అవసరమైనప్పుడు అరకొర సాగునీరు రావడవంతో పూర్తిస్థాయిలో చివరి ఆయకట్టు వరకు నీరు అందడం లేదన్నారు. వెలుగోడు రిజర్వాయర్‌లో నీరు ఉన్నప్పటికి తెలుగుగంగ కాలువలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. శాసన సభ్యులు అరకొర నీరు అందిస్తు పూర్తిస్థాయిలో నీరు అందిస్తున్నామని చెప్పుకోవడం తగదన్నారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తినప్పుడు ఏ ప్రాజెక్టులో ఎన్నినీళ్లు ఉన్నాయి. కాల్వలకు ఎంత నీరు అవసరమో తెలుసుకొని ముందు జాగ్రత్తగా ప్రభుత్వం దృష్టికి తెచ్చి చర్యలు చేపట్టలేకపోవడం అవగాహన రాహిత్యం అన్నారు. ఇందుకు శాసన సభ్యులే బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం, శాసన సభ్యులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన తెలిపారు.

## జగనన్నతోనే సుపరిపాలన సాధ్య పడింది ; వైసీపీ శ్రేణులు

**ఆదోనిటౌన్, నవంబర్14, ప్రభాతవార్త;** జగనన్నతోనే సుపరిపాలన సాధ్య పడిందని, మరొక అవకాశం జగనన్నకు ఇస్తే మరింత అభివృద్ధి సాధ్య పడుతుందని, సంక్షేమం, పరిపాలనాదక్షత, జీడీపీ రేటింగ్‌లో రాష్ట్రానికి మొదటిస్థానం సంపాదించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి ఎనలేనిదని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, జేసీఎ కన్వీనర్ మధుసూదనశర్మ, ఆదోని పట్టణాధ్యక్షులు దేవా అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని 14వ వార్డు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు ఈ వార్డులో రూ.18 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. వివిధ పథకాల రూపాల్లో ప్రజలకు అందించడం జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఒక్క సంక్షేమ పథకమైనా ప్రజలకు ఇవ్వలేని పరిస్థితి ఉండేదన్నారు. కేవలం వాళ్ల పార్టీ కార్యకర్తలకే ఆ పథకాలు అందించారన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకెళ్తోందన్నారు. జగనన్న అమలు చేస్తున్న నాడు-నేడు పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకుందన్నారు. జగనన్న దిశ చట్టాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకొని శక్తి అనే చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. జగనన్న ఇంటింటికి రేషన్ డోర్ డెలివరీని ఆమ్ ఆద్మి పార్టీ పంజాబ్, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. జగనన్న వలంటీర్, గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థని కేరళ ప్రభుత్వం అమలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. జగనన్న అమ్మ ఒడిని స్ఫూర్తిగా తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్రంలో అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. జగనన్న చేసిన రైతు భరోసా కేంద్రాల తరహాలోనే కేరళలో ఆ ప్రభుత్వం ఈ విధానాలను అమలుపరిచేందుకు సిద్ధమవుతోందన్నారు. ఆర్‌బీకేల పనితీరుపై అధ్యయనం చేస్తోందని, ఆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి పరిశీలన చేస్తోందన్నారు. రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే సంక్షేమ పథకాలు, అభివృద్ధే ప్రజల ముంగిటకే విద్య, వైద్యం, ఆరోగ్యం అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, వార్డు ఇన్‌చార్జి సికిందర్, మమ్ముత్తుస్వామి, బాలాజీ, ఆనంద్, చలపతి, టిప్పు, షేక్షావలి, తాయన్న, శీన, బండి నిజాం, బండి ఉస్మాన్, గని, చాంద్‌బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.50వేలు విరాళం

**బనగానపల్లెరూరల్, నవంబం14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ నిత్యాన్నదాన సత్రం అభివృద్ధి కొరకు హైదరాబాద్ నగరానికి చెందిన ఎస్.రమణయ్య కుమారుడు శ్రావణ్ కుమార్ దంపతులు రూ.50వేలు నగదును మంగళవారం ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ మేరకు దాత దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం దాత దంపతులను శాలువకప్పి పూమాలలతో సత్కరించారు.

## మదర్‌మోడల్ స్కూల్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే



**అవుకు, నవంబం14, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్న బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలంటే నెహ్రూకు చాలా ఇష్టమని వారి స్వాతంత్ర్య పోరాట విషయాలు దేశ తొలి ప్రధానిగా ఆయన చేసిన సేవలు పిల్లల పట్ల ఆయనకు ఉండే ప్రేమను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నియమబద్ధంగా అయ్యప్పదీక్షలు కొనసాగించాలి

**బనగానపల్లె, నవంబం14, ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి మాల ధరించిన భక్తులు నియమబద్ధంగా దీక్షలను కొనసాగించాలని గురుస్వామి కాటసాని ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్పస్వాముల కోసం దాతల సహకారంతో అన్నదాన శిబిరాన్ని గురుస్వామి, వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి తమ సోదరుడు, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి పూజ, భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దీక్షాదారులకు అన్నదాన కార్యక్రమాన్ని కాటసాని ప్రసాదరెడ్డి, సోదరులు కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటసాని ప్రసాదరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ అయ్యప్పస్వాముల అన్నదాన శిబిరం ఏటా భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నవంబర్ నెలలో మండల దీక్షలు మొదలైనప్పటి నుంచి మకర జ్యోతి వరకు అన్నదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీక్షాదారులు నియమబద్ధంగా దీక్షలు చేస్తూ శిబిరంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గాలి మద్దిలేటిరెడ్డి, సిహెచ్ నాగిరెడ్డి, రాజ్‌టీవీ వేణుగోపాల్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, గంగుల శేఖర్‌రెడ్డి, కసిరెడ్డి మహేశ్వరరెడ్డి, గోపవరం గోపాల్‌రెడ్డి, సాధుల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస పూజలు ప్రారంభం

**చాగలమర్రి, నవంబం14, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం నుండి కార్తీకమాస పూజలు శివాలయాల్లో ప్రారంభమయ్యాయి. చాగలమర్రి పట్టణంలో కార్తీకమాస పూజలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక సంతమార్కెట్ సమీపంలోని బీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్తీకమాస పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ధ్వజారోహణ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివనాగప్ప, రాజేంద్రుడు, నాగరమేష్, చంద్రమౌళి, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లెల్సీ నీటికి ఎలాంటి సాగునీటి వసూళ్లు చేయడంలేదు

**సిబెళగల్, నవంబం14, ప్రభాతవార్త:** ఎల్లెల్సీ కాలువ ద్వారా బ్రాహ్మణదొడ్డి గ్రామ పరిధిలో ఎవరి దగ్గర నుంచి కాని, ఎవరి దగ్గర కాని సాగునీటికి డబ్బులు వసూళ్లు చేయడంలేదని గ్రామ సర్పంచ్ దస్తగిరి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు సాగుచేసుకున్న పంటలు వర్షాలు కురవకపోవడంతో ఎండిముఖం పట్టాయి. దీంతో గ్రామ రైతుల విజ్ఞప్తి మేరకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పెద్దల సహాయంతో సాగునీటి అధికారులను సంప్రదించి ఎల్లెల్సీ కాలువ నీటిని బ్రాహ్మణదొడ్డి చెరువుకు మరియు పంట పొలాలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. సాగునీరు సకాలంలో అందడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే నేనంటే గిట్టనివారు రైతుల క్షేమాన్ని ఓర్వలేని వ్యక్తులు నా అనుచరుల పై మరియు అధికారుల పై అసత్యారోపణలను చేస్తున్నరన్నారు. దీనిని సర్పంచ్‌గా నేను నా వర్గం సభ్యులు, అధికారులు అందరం కలిసికట్టుగా ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు. ఎల్లెల్సీ అధికారులు ఎలాంటి వసూళ్లకు పాల్పడలేదన్నారు. ఇలాంటి అసత్యారోపణలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఇక పై ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ దస్తగిరి హెచ్చరించారు.

## పెళ్లికానుక అందజేత



**బనగానపల్లెరూరల్, నవంబం14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి దంపతుల సహకారంతో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బీసీ మదనభూపాల్‌రెడ్డి మంగళవారం అదే గ్రామానికి చెందిన జంబి పెద్ద మునయ్య కుమార్తె వివాహం సందర్భంగా పెళ్లికానుకను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ మదనభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతుల ఆశీర్వదంతోనే పలువురు నిరుపేదలకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## జెమ్‌కేర్ కామినేని హాస్పటల్‌లో వరల్డ్ డయాబెటిస్ డే



**కర్నూలు అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త:** కర్నూలు కొత్త బస్టాండ్‌నమీపంలోని జెమ్ కైర్‌కామినేని హాస్పటల్‌లో ప్రపంచ మధుమేహ కార్యమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డా.ఎస్‌వి చంద్రశేఖర్ మరియు దయాబెటాలజిస్టు సిఇఓ వారు మాట్లాడుతూ షుగర్ బారీనపడిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాల గురించి వివరించారు. ఆహారపు అలవాట్లు, వ్యాయామం గురించి తెలిపారు. ఈసందర్భంగా వారు నిర్వహిస్తున్న ఉచిత షుగర్ క్యాంపు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో డా.సి రాఘవేంద్ర కార్డియాలజిస్టు, డా.జివిఎస్ రవిబాబు ఆర్థోపెడిషియన్, డా.బాల మురళీ కృష్ణ జనరల్ సర్జన్, డా.రాంమోహన్‌రెడ్డి, ఎమర్జెన్సీ హెచ్‌ఓడి వీరందరు ఈదినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈకార్యక్రమంలో రూ.2500 విలువగల డయాబెటిస్ చెకప్‌ను రూ.899లకే చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజలు ఈప్యాకేజిని వినియోగించుకోవాలన్నారు. డా.గణేష్ సిఓఓ, రమణ బాబు మార్కెంటింగ్ హెచ్‌ఓడి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 'ప్రారంభమైన జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ..'

**కొలిమిగుండ్ల, నవంబరు 14, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను లైబ్రేరియన్ రాజామనోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజు దివంగత ప్రధాని, మహనేత జవహర్‌లాల్ నెహ్రూ 136జయంతిని పురస్కరించుకొని బాలలదినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రంధాలయ అధికారి రాజామనోహర్ మాట్లాడుతూ ఈనెల 20వరకు గ్రంధాలయ వారోత్సవాలు కొనసాగుతాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన తదితర పోటీలను నిర్వహించి, బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. పుస్తక ప్రదర్శన తదితర కార్యాక్రమాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిమెంట్ సుబ్బారెడ్డి, రమేష్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

ప్యాపిలి నవంబరు14(ప్రభాతవార్త): ఓటర్ల జాబితా తయారీపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి అన్నారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఓటర్ల జాబితాపై వివోలు, సూపర్‌వైజర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో కొత్త ఓట్ల నమోదు, మార్పిడి, పేర్లు తప్పులను డిసెంబరు 9నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మృతి చెందిన వారిపేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలని, జనవరి 5న ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటాయని స్పష ం చేశారు. ఎటువంటి అవకతవకలు లేకుండ తప్పులు లేకుండ ఓటర్ల జాబితాను నమోదు చేయాలని, నిర్లక్ష్యం చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తాహసిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, డిటి మారుతి, విఆర్వోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

### : జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి



– ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

**గడివేముల, నవంబర్14, ప్రభాతవార్త;** గడివేములలోని గ్రంథాలయంలో మంగళవారంనాడు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గడివేముల జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పుస్తకాలు చదివినప్పుడే విజ్ఞానం పెంపొందుతుందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని చెప్పారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్లుకు విద్యతో పాటు విజ్ఞానాన్ని అందించేందుకు కొంత సమయం పుస్తకాలు చదివించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వెంకటేశ్వరరెడ్డి, దేశం నాగేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, రాజరాజేశ్వరి స్కూల్ టీచర్ చెన్నయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

### – దేశం మెచ్చిన నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ



**ఆదోనిలీగల్, నవంబర్14, ప్రభాతవార్త;** మొట్టమొదటి భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి వేడుకలను ఆదోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వమించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీతో కలిసి ఎన్నో స్వాతంత్ర్య ఉద్యమాలు చేశారన్నారు. ఆ ఉద్యమాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటి దేశ ప్రధాని నెహ్రూ సేవలు ఎంతో అద్భుతంగా నిర్వహించారన్నారు. భారతదేశ్వరరజలకు ఒక రాజ్యాంగాన్ని కల్పించిన దేశ్య ప్రజలకు స్వేచ్ఛను కల్పించారని ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరు నెహ్రూ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎంఎండీ నూర్, ఐఎన్‌టీసీ జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.తాయన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నెట్టేకల్ హనుమంతు, ఉపాధ్యక్షులు నాగరాజు, ఖాజా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి

### -ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి



**బండిఆత్మకూరు, నవంబరు 14, ప్రభా తవార్త:** పేదప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందిస్తున్నారని ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఏ కోడురు గ్రామంలో పల్లెకు పోదాం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి, నవరత్నాలు, ఆంధ్రుల ప్రగతికి రథచక్రాలనే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అమలు చేసిన నవరత్నాల్లో భాగంగా వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి రూ.25.69కోట్ల లబ్ధిచేకూరిందని తెలిపారు. ఎటువంటి అవినీతికి అస్కారం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఖాతాలోకి నగదు బదిలీచేసిన ఘనత మనముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, వైస్‌ఎంపీపీ రాగాల వెంకటరమణ, సర్పంచ్ మన్నె జ్ఞానభరణం, కుమార్ బాబు, బూరం శివలింగం, ఎం పుల్లారెడ్డి, లింగమయ్య, సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, విక్రమ్‌సింహానాయక్, యర్రం గోపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాస్టర్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా జరిగిన బాలల దినోత్సవం



**నంద్యాల హాస్పటల్, నవంబరు 14, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్‌స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని కరస్పాడెంట్ మరియు డైరెక్టర్ పి దస్తగిరి తెలిపారు. ఈసందర్భంగా మాస్టర్ పబ్లిక్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెవెన్ హిల్స్ వైద్యులు డా.శ్రీకాంత్‌రెడ్డి, డా.క్రాంతికిరణ్ ముఖ్య అతిధులుగా హాజరయి నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసంరద్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేషధారణలు పలువురిని అలరించాయి. ఇటీవల జరిగిన పరీక్షల్లో మరియు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణంలో కార్తీక శోభ

### -ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే, ఎంపీ



**నంద్యాల క్రైం, నవంబరు 14, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో ప్రముఖ శైవక్షేత్రాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. పట్టణంలోని కేద కేధేశ్వరీ సమేత ప్రదమనందీశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు ప్రాతకాలం నుండి స్వామివారికి మహావాస్య పూర్వక ఏకరుద్రాభిషేకం అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. కార్తీకమాసం పురష్కరించుకొని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఎమెల్సీ ఇసాక్‌బాష హాజరయ్యారు. వీరికి దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభంతో శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయమార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆలయ ఈఓ, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా భక్తాదులకు భోజనాలు వడ్డించారు.

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు దర్మరణం

నంద్యాల క్రైం, నవంబరు 14, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో హరిష్ (25) అనే సాఫ్ట్ ఇంజనీర్ దర్మరణం చెందారు నూనెపల్లెకు చెందిన హరిష్ నంద్యాల పట్టణం నుంచి టౌన్‌లోకి వెళ్తుండగా ఎవిఆర్ఎస్‌విఆర్ కళాశాల బస్సు ఢీకొనడంతో దుర్మణం చెందారు. ఈమేరకు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రందాలయ వారోత్సవాలు

**కోవెలకుంట్ల, నవంబరు 14, ప్రభాతవార్త :** ఏటా నవంబరు 14నుండి ప్రారంభమైయే గ్రందాలయ వారోత్సవాలు ఈసారి కూడా 5వ వారోత్సవాలు ఎంతో అర్భాటముగా ప్రారంభము కావడము జరిగింది. అందులో బాగంగా మండల కేంద్రమైన సంజామలల్లో అధికారి బాలతిమ్మారెడ్డి అధ్యక్షతన వారోత్సవాలు ప్రారంబించారు. ఈసందర్భముగా నెహ్రూ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈవేడుకల్లో గిద్దలూరు రిటైండ్ టీచరు టి.శివన్న చెన్నకేశవశాస్త్రిలు పాల్గొని బాలల దినోత్సవము గురించి ఉపన్యసించారు.

## ప్రసవాలు ప్రభుత్వాసుపత్రిలో జరిగేలా చూడాలి

**చాగలమర్రి, నవంబం14, ప్రభాతవార్త:** ప్రసవాలు ప్రభుత్వాసుత్రుల్లో జరిగేటట్లు చూడాల్సిన బాధ్యత అందరి పై ఉందని 104 జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక చాగలమర్రి ప్రభుత్వ వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 236 మందిని వివిధ పట్టణాల్లోని ఆరోగ్యశ్రీ వైద్యశాలలకు ప్రతిపాదించగా అందులో 154 మంది పూర్తిగా చికిత్సలు చేయించుకున్నరన్నారు. మిగిలిన 82 మందికి కూడా వైద్యచికిత్సలు చేయించాల్సిన బాధ్యత ఆయాలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య ఆశా కార్యకర్తల పై ఉందన్నారు. వారికి త్వరగా చికిత్సలు చేయించి మెరుగైన వైద్యం అందేటట్లు చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రతివారం వైద్యపరీక్షలు నిర్వహించి వారికి కార్డులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, వైద్యులు ఇమ్రాన్, ఎంఎల్‌హెచ్‌పీ వెంకటేశ్వర్లు, వెంకటమ్మ, వైద్యారోగ్య, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పాలనలో తేడా చూడండి

### :- మాజీ జడ్‌పిటిసి పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి



**తుగ్గలి, నవంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనకు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు తేడా చూడాలని మాజీ జడ్‌పిటిసి పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని పగిడిరాయి గ్రామ సచివాలయం నందు మాజీ జడ్‌పిటిసి పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి సమక్షంలో మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతుల ఆధ్వర్యంలో ఏపి జగనే ఎందుకు కావాలంటే(వై ఏపి నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో లంచాలకు తావు లేకుండ రాజకీయాలకు అతీతంగా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సిఎం జగన్ ఇంటింటికి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న సిఎం రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలను ఎందుకు అందించలేదు.. ఇప్పుడున్న సిఎం జగనన్న ఇప్పుడెందుకు ప్రజల గురించి ఆలోచించి ప్రజల మేలుకై అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు లబ్ది చేకూరుస్తున్నారని దీంతో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ విషయాలను వాలంటరీలు తన పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడాను గమనించాలని ప్రతి కుటుంబానికి వివరించాలని కోరారు. వాలంటీర్లకు కిట్లను అందచేశారు. అనంతరం మాజీ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వైసిపి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి, మారెళ్ల సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు అట్టా గోపాల్‌రెడ్డి, సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతు, రాతన మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ చాంద్ భాషా, మైనార్టీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ టిఎండి హుస్సేన్, రాంకొండ సుధాకర్‌రెడ్డి, రాంపల్లి నాగభూషణం రెడ్డి, గుంత రఘు, రంగనాథ్‌రెడ్డి, వ్యవసాయ కమిటీ మండల సలహాదారుడు సోమశేఖర్‌రెడ్డి, రంజాన్, హనుమంత్‌రెడ్డి, సత్యప్ప, రామాంజనేయులు, ముడియాల ఈశ్వర్‌రెడ్డి, గిడ్డయ్య, రామాంజనేయులు, విష్ణువర్ధన్‌రెడ్డి, దివాకర్, ముక్కెళ్ల గిడ్డయ్య, లక్ష్మణస్వామి, వెంకటేష్, మారెళ్ల సుధాకర్‌రెడ్డి, లింగన్న, బాలుతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

### - జూనియర్ సివిల్ జడ్జి సాయితేజ

**ఆత్మకూరు నవంబర్14, ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులుగా ఉంటూ దేశాని తీర్చిదిద్దే విదంగా విద్యార్థులు ముందుండాలని ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి సాయితేజ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శాంతినికేతన్ హైస్కూలులో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు బావి తరాల భవిష్యత్‌కు బాటలు వేసే విదంగా ఉన్నత శిఖరాలను అందించే విదంగా ముందుండాలని వివరించారు. చదువుతో పాటు న్యాయచట్టాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా బాలల దినోత్సవాని ఎంతో గొప్పగా జరుపుకోవడం గౌరవకారణమని అన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉంటే దేశంలో ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుదర్శనం, మణాక్యరావు, శాంతి నికేతన్ హైస్కూలు కరస్పాండెంట్ దాసు, పాఠశాల హెచ్‌ఎం కర్నాకర్, న్యాయశాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 'నేడు వాహనాల వేలం పాట - ఎస్ఐ రమేష్‌రెడ్డి'



**కొలిమిగుండ్ల, నవంబరు 14, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ ఆవరణంలో నేడు బుధవారం వాహనాల వేలం పాటలు నిర్వహించనున్నట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి మంగళవారం వెల్లడించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 6వాహనాలకు ఈవేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో వాహనాలను వేలం వేయనున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు. నంద్యాల ఆర్టీఓ నిర్ణయించిన ధరల ప్రకారం వేలం పాటలు మొదలవుతాయని అన్నారు. ఆసక్తి కలిగిన వారకు రూ.5000 డిపాజిట్ చెల్లించి, వేలం పాటల్లో పాల్గొనాలని సూచించారు.

## ప్రజలు మధుమేహం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిస్ డే




**ఆదోనిటౌన్, నవంబర్14, ప్రభాతవార్త ;** లయన్స్ క్లబ్, అవోపా ఆధ్వరయంలో మంగళవారం ఆదోని పట్టణంలో ప్రపంచ దయాబెటిసన డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, పట్టణాధ్యక్షుడు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో డయాబెటీస్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డయాబెటీస్ అనే వ్యాధి రోజురోజుకు ఎక్కువ అవుతుందన్నారు. ఇందులో రక్తంలో చక్కెర పెరిగి అనేక అవయవాలు పాడవుతాయన్ననరు. ముఖ్యంగా కళ్లు, నరాలు, మూత్రపిండాలు, రక్తనాళాలు తదితరవి దెబ్బతింటాయని చెప్పారు. మనదేశంలో ఈ వ్యాధి రోజురోజుకు పెరుగుతోందని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లయన్స్ క్లబ్, అవోపా ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఉచితంగా రక్త పరీక్షలు చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు మధుమేహం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం సతీష్ మెడిక్యూర్ ఆస్పత్రి ఆవరణలో ఉచిత రక్త పరీక్షా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, ఈసీ మెంబర్ వనపరాజు, అవోపా అధ్యక్షుడు శ్రీనాథ్‌గుప్తా, కార్యదర్శి సతీష్, మహిళా విభాగ్ అధ్యక్షురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామి ఆలయంలో అవినీతిని అరికట్టాలి

### – జనసేన మండల నాయకులు రామాంజనేయులు డిమాండ్



**కౌతాళం రూరల్, నవంబర్14, ప్రభాతవార్త;** మండలంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని జనసేన మండల నాయకులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవస్థానానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకుంటారన్నారు. దేవాలయానికి కోట్లలో ఆదాయం వస్తున్నా అభివృద్ధికి మాత్రం నోచుకోలేదన్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని భక్తుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. అలాగే టెండర్ విషయంలో తలనీలాలు, టెంకాయలు, బియ్యం, బేడలు, ఈ టెండర్లను ఒకే వ్యక్తికి పేరు మారుస్తూ బినామీ పేర్లు మీద టెండర్లు కట్టబెడుతున్నారన్నారు. దీనివల్ల ఆలయ ఆదాయం తగ్గుతుందన్నారు. మరలా రీ టెండర్ నిర్వహించాలన్నారు. అలాగే టెంకాయల నుంచి తలనీలాలుసమర్పించే వరకు అవినీతి అడుగడుగునా ఉందన్నారు. వెంటనే జిల్లా దేవదాయశాఖ అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నరు. లేనిపక్షంలో హిందూ సంఘాలను కలుపుకుని భారీ ఎత్తున ధర్నాకు పూనుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



**ఉయా ్యలవాడ, నవంబర్14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మయలూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతిని మరియు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ దేశాన్ని బ్రిటిష్ కదంబ హస్తాల నుంచి విడిపించేందుకు కీలకంగా వ్యవహరించారన్నారు. మహాత్మా గాంధీతో ఏర్పడిన పరిచయం ఆయనను దేశ స్వాతంత్రోద్యమంలోకి దిగేలా చూసిందన్నారు. తన తిరుగుబాటు చర్యలతో ఆయన జైలుపాలు కావాల్సి వచ్చిందన్నారు. 1947లో ప్రధానిగా ఎన్నికై 1964లో మరణించేంతవరకు ఆ పదవిలోనే కొనసాగారని ఆయన అన్నారు. ఈ మేరకు విద్యార్థులకు పాఠశాలలో క్రీడపోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జె.డి.పార్వతి, మాధవీ, లత, సుబ్బారెడ్డి, రమణయ్య, కృష్ణయ్య, శ్రీనివాసులు, ఓబులేసు, సంజీవగౌడ్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆక్వాటిక్స్ టీం సెలెక్షన్స్



**కల్లూరు,నవంబరు 14,ప్రభాతవార్త :** కర్నూలు నగరానికి అతి సమీపంలో ఉన్న అశోక ఉమెన్స్ కాలేజీ నందు మంగళవారం ఈత పోటీలను అనంత పురం జెఎన్టీయూఏ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి యూనివర్సిటీ ఆక్వాటిక్స్ మెన్ అండ్ ఉమెన్స్ టీం సెలక్షన్ని కాలేజీ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జేఎన్టీయూఏ అనంతపురం యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ బి జోజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి విద్యార్థికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని నెలకొల్పుతాయని తెలియజేశారు. ఈ ఈత పోటీలను ఎంతో ఘనంగా నిర్వహించిన అశోక ఉమెన్స్ కాలేజీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అంతేకాకుండ జేఎన్టీయూఏ ఆక్వాటిక్స్ టీం సెలక్షన్లో అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు ఎంపికైన కె యశ్వీత,వై శ్రావణిలు ఇరువురు మొదటి,ద్వితీయ స్థానంలో ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఎస్విసిఈ నుండి ఎన్ షాన్విరెడ్డి ఎంపికైనట్లు తెలిపారు. జేఎన్టీయూఏ పరిధిలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు వివిధ విభాగాలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించినట్లు తెలిపారు. క్రీడలు ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని అలాగే ఉద్యోగ అవకాశాలకు మైలురాయిగా నిలుస్తాయన్నారు. మెన్స్ టీంలో ఎస్ మహమ్మద్ ఫర్హాన్‌బి షాహిర్,పి శశిధర్‌రెడ్డి,ఎస్వి సిఈడి వచన్,ఎం త్రినాథ్,ఎన్ ఈసిఎన్ ఈ నాగవెంకట్,ఎస్వి సిఈ బి సాయి కిషన్,జెపిఆర్ఈసి కె కార్తీక్,ఎస్విసిఈ సెలక్షన్ కార్యక్రమంలో జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కోచింగ్ హెడ్ విజయ్ క్రిష్టి ఏఎ ధవలేశ్వర్,పిజికల్ డైరెక్టర్స్ పి విజయలక్ష్మి,ప్రశాంతి,ఇతర కళాశాల ఫిజికల్ డైరెక్టర్ క్రీడాకారులు,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టుకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి



**పెద్దకడబూరు,నవంబర్ 14,ప్రభాతవార్త:** అర్హు లన ప్రతి జర్నలిస్టుకు ఇంటిస్థలాలు ఇవ్వాలని ఏపియుడబ్ల్యుజె తాలుకా నాయకులు ఈరన్న, పుల్లయ్య,భీమన్న మండల అధ్యక్ష,కార్యదర్శులు సోమన్న,రామన్నలు అన్నారు.జర్నలిస్టుల ఇంటిస్థలాల విషయమై మంగళవారం ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో తహశీల్దార్ వీరేంద్రగౌడ్‌తో చర్చించారు.మండల కేంద్రంలో గాని చుట్టుపక్కల ప్రాంతాల్లో జర్నలిస్టులకు ఇంటిస్థలాలు అందేలా చూడాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి జర్నలిస్టుకు స్థలాలు కేటాయించాలన్నారు.ఇందుకు సంబంధించి భూసేకరణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజె జర్నలిస్టులు ఎంసి నారాయణ,ఏలియాస్,రాజు,శివ,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది అంకిత భావంతో పని చేయాలి -చీఫ్ మేనేజర్



**నందికొట్కూరు,నవంబర్ 14,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేస్తే వృత్తిలో మంచి నైపుణ్యత సంపాధించడంతో బ్యాంక్‌కు వచ్చే ప్రజల మన్ననలు పొంద వచ్చునని కె.డి.సి.సి.బ్యాంక్ చీఫ్ మేనేజర్ సరోజమ్మ తెలిపారు. మంగళవారం పట్టణంలోని కె.డి.సి.సి.బ్యాంక్ ఆవరణంలో ఏడు రోజుల పాటు జరిగే సహకార ఉత్సవాల సందర్భంగా చీఫ్ మేనేజర్ సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాటాడుతు ససహకార బ్యాంక్‌లలో సహకార సంఘాల్లో సభ్యులు ఖాతాదారుల మధ్య స్నేహ భావంగా మెలగాలన్నారు. సహకార జెండా ఏడు రంగులతో పోలి ఉంటుందని ఒక్కోక్కరంగుకు ఒక నిర్దిష్టమైన ఆశయం ఉంటుందని అది ప్రతి ఒక్కరు అమలు చేసేందుకు కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మేనేజర్ రత్నమ్మ, అసిస్టెంట్ మేనేజర్లు శిరీషా, స్పందన, సూపర్‌వైజర్ చక్రపాణిరెడ్డి, సిబ్బంది మహేశ్వర్‌రెడ్డి, చరితసోయల్, శ్యాంప్రసాద్, శివన్న, ఏజెంట్లు పాల్గొన్నారు.

## శనగల బసవన్న స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్14,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



**హొళగుంద,నవంబరు 14,ప్రభాతవార్త:** మొట్ట మొదటి భారత ప్రధాని దివంగత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు పాల్గొని జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ నెహ్రూకి పిల్లలంటే చాలా ఇష్టం కనుక నవంబరు 14న ఆయన జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు. నెహ్రూ దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోయ వీరేష్,బోయ నాగప్ప, చాకలి శేఖర్,ఖలీల్,హరిజన నరసప్ప,బోయ సుధాకర్,వీరేష్,ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌లాల్ నెహ్రూ సేవలు మరువలేము - ఎంఈఓ



**పగిడ్యాల, నవంబరు 14,ప్రభాతవార్త :** భారత దేశప్రథమ ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను మరువలేమనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం కొత్త పాలమర్రి ఎంపిపిఎస్.స్థానిక భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ జవహర్‌లాల్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత ప్రథమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబరు 14వతేదీన "బాలల దినోత్సవం " నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు.భారతదేశంలో విద్య,వైద్య,నీటిప్రాజెక్టుల అభివృద్ధికి కృషిచేశారనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ జవహర్‌లాల్ నెహ్రూ సేవలను కొనియాడురు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,భవిత కేంద్రంలో ఐఈఆర్‌పిఎస్.పి.రామకృష్ణయ్య, అరుణకుమారి, ఎంఆర్‌సి సిబ్బంది టిడిపి మధు, ఎంఐఎస్ రామకృష్ణ,ఎర్రన్న పాల్గొన్నారు.

**బాలల దినోత్సవంలో అలరించిన విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు :** స్థానిక జెడ్పీపాఠశాలలో మంగళవారం నిర్వహించిన బాలల దినోత్సవం కార్యాక్రమలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,కోలాటం అలరించాయి. బన్ని బృందం నిర్వహించిన నృతం అందరినీ అకట్టుకుంది. ముందుగా పండిట్ జవహర్‌లాల్ నె హ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. అయన సేవలను కొనియాడారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎం.మోదీనాయక్,శైలకుమారి, క్రీడా శ్రీ తోకల పీతాంబరరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవం :** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపాటానికి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి తరలిరండి



**బనగానపల్లె,నవంబం14,ప్రభాత వార్త:** నంద్యాల జిల్లా ఏపీ ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదిన ఉదయం 10 గంటలకు నంద్యాలలో మున్సిపల్ హైస్కూల్ మైదానంలో జరిగే సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరుకల సంఘీయులు పెద్దఎత్తున తరలిరావాలని ఏపీ ఎరుకల సేవా సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యాక్షులు దేగల విఘ్నేశ్వరుడు కోరారు.ఈ సభకు షెడ్యూల్ తెగల ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ చైర్మన్ డి.జి.వి.శంకరరావు,ఏపీ ఎరుకల సేవా సంఘం చైర్మన్ పాలపర్తి శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.ఎరుకలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి వాటిని పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.కులవృత్తిని నమ్ముకుని ఉన్న ఎరుకల సంఘీయుల,నిరుద్యోగ యువతీయువకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విన్నవించడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు ప్రతి ఎరుకల కుటుంబాన్ని కలిసి సభకు ఆహ్వానం పలికి కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎరుకల సేవా సంఘం నాయకులు ఈసారి కుమార్,ఈసారి పెద్దరాముడు,ఈసారి శ్రీనివాసులు,మాజీ ఎంపిటిసి ఈసారి ఎల్లయ్య,పెనుగొండ రామదాసు,పెనుగొండ శ్రీరాములు,కలింగిరి శ్రీరాములు,కలింగిరి సురేష్,పాముల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులకు ప్లేట్లు పంపిణీ



**మిడుతూరు, నవంబర్14, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో బాలల దినోత్సవం సందర్భంగా అంగన్‌ఆడీల్లో చదువుతున్న చిన్నారులకు వైకాపా నాయకులు బన్నూరు చంద్రారెడ్డి సతీమణణ బన్నూరు తులసమ్మ జ్ఞాపకార్థం ప్లేట్లు, చాపలు, నీళ్ల బాటిళ్ల ఎంపీడీఓ నాగేశాషాచలరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. బన్నూరు తులసమ్మ కన్నుమూసి మూడు సంవత్సరాలైన సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం బన్నూరు చంద్రారెడ్డి, బన్నూరు రవికుమార్‌రెడ్డి, బన్నూరు పార్థసారథిరెడ్డిలు సహాయ సహకారంతో మిడుతూరులోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పై వస్తువులు అందజేయడం జరిగింది. ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశం మొదటి ప్రధాని చాచా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలను మననం చేసుకొని కొనియాడుతూ ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు ఝాన్సీలక్ష్మిబాయి, మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వస్తువుల దాత బన్నూరు చంద్రారెడ్డిని దుశ్శాలువాలు కప్పి ఎంపీడీఓ, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా పోలీసులు ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కోటేశ్వరమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు వరలక్ష్మి, రేణుక, గ్రామ పంచాయతీ సుధీర్, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో 56వ జాతీయగ్రంథాలయ వారోత్సవాలు షురూ



**వెల్దుర్తి,నవంబర్14,ప్రభాతవార్త :** స్థానిక వెల్దుర్తి శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయ అభివృద్ధికమిటీ ఛైర్మెన్ తిరివీధిసాయిప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం 56వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. నెహ్రూజయంతిని పురస్కరించుకొని నిర్వహిం చే బాలలదినోత్సవంను విద్యార్థులతో జరుపుకున్నారు.భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రు చిత్రపటానికి ఆయన గ్రంథాలయాధికారిణి కవితబాయి,హరిసింహానాయుడుతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ నెహ్రు దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.ఈ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వతేదివరకు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు.తల్లితండ్రులను, గురువులను గౌరవించాలన్నారు.అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధికమిటీ ఛైర్మెన్ తిరివీధిసాయిప్రసాద్,గ్రంథాలయాధికారిణి కవితబాయి,హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్‌బాష,ఉపాధ్యాయులు అల్లబకాష్,రఘు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 17న జిల్లాస్థాయి షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు

**కర్నూలు న్యూసిటి, నవంబరు 14, ప్రభాతవార్తః** ఈనెల 17వ తేదిన శుక్రవారం స్థానిక ఔట్‌డోర్ స్టేడియం నందు కర్నూలు జిల్లాస్థాయి అండర్-14 అండ్ 19 బాల బాలికల విభాగంలో షూటింగ్ బాల్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి ఈశ్వర్‌నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబరు 9 నుంచి 11 వరుకు బాపట్ల జిల్లాలో జరిగే 42వ అండర్ 19 రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు కర్నూలు జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారు. మరిన్ని వివరాలకు 7013886343 ఫోన్‌నం. సంప్రదించాలన్నారు.

## స్టార్ సొసైటి అధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం



**నంద్యాల హాస్పటల్, నవంబరు 14, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం నందమూరినగర్‌లోని స్టార్ సొసైటి అద్వర్యంలో మన దేవ మొట్టమొదటి ప్రధాన మంత్రి స్వాతంత్ర్య సమరయోధులు పండింట్ జవహర్‌లాల్ నెహ్రు పుట్టిన రోజు సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యురాలు వై రాజేశ్వరమ్మ పాల్గొని జవహర్‌లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లడుతూ జవహర్‌లాల్ నె హ్రు చేసిన సేవలు నేటి బాలలే రేపటి పౌరులని అని ఆమె కొనియాడారు. ఆయన జన్మదినాన్ని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈదినం నుండి 20వ తేది వరకు వారోత్సవాలుగా జరుపుకుంటాం. అనంతరం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన వేషధారణ అందరిని అలరించాయి. స్టార్ సొసైటి కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు, సిబ్బంది ఎన్‌పి రాజు, సౌజన్య, హాస్టల్ వార్డన్ నాగలక్ష్మి, ఎన్‌సిఎల్‌పి సిబ్బంది లక్ష్మీదేవి, నాగమణి, లక్ష్మీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు



**కర్నూలు విద్య, నవంబరు 14, ప్రభాతవార్తః** స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ అల్తాఫ్ అద్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ ఏజిఎం రమేష్ అదేశాల మేరకు నిర్వహించిన వేడుకలకు ముందుగా జవహర్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళ్లు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లక్షసాధనకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. చిన్నారుల అలోచనలకు తగ్గట్టుగా తల్లిదండ్రులు సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించి క్రీడా క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధ, ఏడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలలకు ఇష్టం చాచా నెహ్రూ



**బనగానపల్లె,నవంబం14,ప్రభాతవార్త:** దేశ తొలిప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు బాలలంటే చాలా ఇష్టమైన బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేట మరియు కస్బా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు ఎన్.ప్రతాప్,వై.సుంకన్నలు పేర్కొన్నారు.మంగళవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకు ని ఒకే సముదాయంలో నిర్వహింపబడుతున్న తెలుగుపేట మరియు కస్బా పాఠశాలల ఉపాధ్యాయుల బృందం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్‌ఎంలు ప్రతాప్,సుంకన్నలు సహచర ఉపాధ్యాయులతో కలిసి నె హ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకనే ఆయన పుట్టిన రోజున బాలల దినోత్సవం జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ఉపాధ్యాయులు కె.సత్యప్రకాశం,చల్లా కృష్ణయ్య,కె.నాగరాజు, పుష్పలత,సలీం,ఎస్.అబ్దుల్ షరీఫ్,టి.అబ్దుల్లా,సత్యనారా యణరెడ్డి తదితర ఉపాధ్యాయులతోపాటు రెండు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు నెహ్రూ గురించి ప్రసంగించడం మరియు సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గోపాల్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



**ఆదోని రూరల్,నవంబరు 14,ప్రభాతవార్త :** విద్యార్థి సంఘాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గోపాల్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పిడిఎస్‌యు జిల్లా నాయకులు సోమశేఖర్,వైఎస్సార్ ఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగప్ప,బిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్,ఆర్‌పిఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్,డిఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు ఉదయ్,ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వంశీ,టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు తేజ,నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు సూర్యలు డిమాండ్ చేశారు. మంగళవారం టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల నందు విద్యార్థి సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో టిఎన్‌ఎస్‌ఎఫ్,పిడిఎస్‌యు,వైఎస్సార్ ఎస్‌యు, ఏఐఎస్‌ఎఫ్,బిడిఎస్‌ఎఫ్,ఆర్‌పిఎస్‌ఎఫ్,డిఎస్‌ఎఫ్,పిడిఎస్‌ఓ విద్యార్థి సంఘాలు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానుద్దేశించి వారు వాట్లాడుతూ నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి గురువు స్థానంలో విద్యాబుద్దులు నేర్పి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాల్సిన వ్యక్తి విద్యార్థి సంఘాలపై ఈ రకంగా దుర్భాషలాడటం,అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా సిగ్గుచేటన్నారు. గోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై విద్యార్థి సంఘాలకు తక్షణమే బహిరంగంగా పట్టణ నడిబొడ్డున క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు గణేష్,నూర్,ఈరన్న,హేమంత్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పాలనకు అండగా నిలుద్దాం..



**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త :** వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా అందించిన సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందిరికి అందించడం జరిగిందని జేసిఎస్ మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. మంగళవారం కోసిగిలోని 5వ సచివాలయ పరిధిలోని గాంధీనగర్, రామక్కమ్మగుడి, ఎన్‌టీఆర్ కాలనీ, బీరప్పగుడి కాలనీలలో గడప గడపక మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల పార్టీ అధ్యక్షులు బెట్టన్నగౌడ్, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులులతో కలసి మురళీమోహన్‌రెడ్డి కాలనీలలోని ప్రతి ఇంటిని సందర్శించి ముఖ్యమంత్రి జగన్ అందించిన సంక్షేమ ఫలాలు గురించి, ఇంకా సమస్యలు ఏవైనా మిగిలి ఉన్నాయని కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు.. ప్రభుత్వం హయాంలో గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ప్రతి ఇంటికీ పలు రకాల సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా కలిగిందని, దీంతో ప్రజలంతా జగన్ పాలనపై విశ్వాసంతో ఉన్నారన్నారు.. అనంతరం మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ అవినీతి రహిత సువరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలిచి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అలాగే మంత్రాలయం ఎంఎల్‌గా బాలనాగిరెడ్డిని చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాల గురించి వివరిస్తూ వారికి కరపత్రాలు పంపిణి చేసారు..ఈ కార్యక్రమంలో మాజీ సింగల్‌విండో అధ్యక్షులు మఠంమహంతేష్‌స్వామి, సీనియర్ నాయకులు మాణిక్యరాజు, హోళగుంద కోసిగయ్య, నాడిగేని నాగరాజు, యువనాయకులు జగదీష్‌స్వామి, కో-ఆప్షన్ సభ్యులు షౌకత్ అలీ, చూడి బసిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరు మల్లికార్జునరెడ్డి, బెళగల్ మల్లికార్జునగౌడ్, కాల్వ లక్ష్మయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

## అర్హులందరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు



**ప్యాపిలి నవంబరు14(ప్రభాతవార్త ):** అర్హులైన వారందరికి పారదర్శకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నదని మండల సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ బోర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామ సచివాలయంలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగనన్న..ఆంధ్రప్రదేశ్‌కు నువ్వే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వార 9కోట్ల93లక్షల 85వేల100 రూపాయలను ప్రత్యక్షంగా నగదును లబ్దిదారులు పొందారని, అదే విధంగా పరోక్ష ప్రయోజనాల బదిలీ కింది 3కోట్ల 78లక్షల 55వేల 267 రూపాయలను లబ్ది పోందినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహమండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, గజేంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్ జోన్నగిరి సరోజమ్మ, స్థానిక నాయకులు తిరుపాల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, సాయికృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెద్దపాయి సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**కోవెలకుంట్ల,నవంబరు 14,ప్రభాతవార్త :** బారత మాజీ ప్రదాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు కోవెలకుంట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా స్థానిక ప్రభుత్వం పాఠశాల నెహ్రూ చిత్రపటానికి ప్రదానోపాద్యాయులు రాజయ్య పూలమాల వేసి అయన చేసిన సేవలను కొనియా డారు.అలాగే సప్తగిరి పాఠశాల నాగేశ్వరరెడ్డి వికాస్‌లో వినేద్ కుమారు, అదర్శనందుశ్రీనివాసయాదవ్, చిదానందలో గురుస్వామి, శ్రీనివాసలో గోపాల్‌రెడ్డి, అగ్రికల్చరు కాలేజిలో శివశంఖరరెడ్డి,గోటూరు కాలేజిలో సుబ్బారెడ్డిలు నెహ్రూరు చిత్ర పటానికిపూలమాల వేసి నివాల్లు అర్పించారు.

## 21వ అంగన్‌వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు నవంబర్14,ప్రభాతవార్త:** ప్రపంచ బాలల దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం పట్టణంలోని 4వ వార్డు పరిధిలో ఎస్పీజిపాలెం 21వ అంగన్‌వాడి కేంద్రంలో కార్యకర్త అన్నలదాసు వాణి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. చిన్నారులతో చప్పట్లు కొట్టించి బాలల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగనవాడి కార్యకర్త మాట్లాడుతూ నేటి తరంలో దేశాని తీర్చిదిద్దే విదంగా బాలలు రేపటి పౌరులుగా ఉండి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తారని తెలియజేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా బాలల దినోత్సవ వేడుకలను పండుగలాగ జరుపుకోవడం హర్షించదగ విషయమని తెలియజేశారు. అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారంను అందిస్తూ బాలింతలకు, గర్బవతులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను చేరవేసే విదంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు చొరవ తీసుకుంటున్నారని తెలియజేశారు. ప్రతి చిన్నారికి చదువుతో పాటు క్రమ శిక్షణ చిన్న వయస్సునుంచి అవగాహన కల్పిస్తే రాబోయో బావితరాలలో నేటి బాలలే రేపటి పౌరులుగా దేశాని తీర్చిదిద్దేవారవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి హెల్పెర్, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పై దృష్టి పెట్టండి - ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి



**అవుకు,నవంబం14,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని సమస్యల పై అధికారులు దృష్టి పెట్టాలని అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి అన్నారు.పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం అధికారులతో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలియజేశారు.పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఉన్నా పైప్‌లీకేజిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అలాగే పట్టణ శివార్లలోని కస్తూర్బా,ఎస్సార్బీసీ,మోడల్ స్కూల్‌లో ఉన్న తాగునీటి సమస్యను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అక్కడ ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కొత్తగా నిర్మించబోయే ట్యాంకు పూర్తయితే ఆ సమస్య తీరుతుందని ఆయన తెలియజేశారు.పట్టణంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు.పట్టణాభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అవుకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విన్‌కుమార్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు



**పత్తికొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** నేటి బాలలే రేపటి పౌరులని అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక శాంతి టాలెంట్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మొదటి భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మొట్టమొదటి భారత ప్రధాని,భారతరత్న అవార్డు గ్రహీత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని కావున నెహ్రూలాంటి ఆదర్శాలను పుణికిపుచ్చుకున్న,శాస్త్రీయ దృక్పథం కలిగిన,ప్రపంచ శాంతి ప్రముఖులు మనదేశానికి నేడు ఇలాంటి నాయకులు,అవసరమని,బాలలు నెహ్రూ ఆదర్శంగా తీసుకోవాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం



**చాగలమర్రి,నవంబం14,ప్రభాతవార్త:** స్థానిక పాతబస్టాండ్‌లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం ఏకశిలపదునెట్ట ఒబడి అయ్యప్ప ఆలయంలో మంగళవారం అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఆలయ అధ్యక్షులు సుంకు జనార్ధన్‌రావు,గౌరవాధ్యక్షులు తొంబందు గురుప్రసాద్,ప్రధాన కార్యదర్శి మదలపల్లె లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.మొదట అన్నదాన కార్యక్రమానికి శాశ్వత విరాళం అందజేసిన భక్తులకు ఆలయంలో సన్మానం చేశారు.అనంతరం అయ్యప్పమాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప మాలధారులకు వచ్చే ఏడాది జనవరి 13 వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొంబందు విద్యాసాగర్,నాగేంద్ర కుమార్,కృషం శివప్రసాద్, సుబ్రహ్మణ్యం,నాగభూషణం,యల్లంపల్లి రవికిరణ్,గురుస్వామి,రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం

**కల్లూరు,నవంబరు 14,ప్రభాతవార్త :**మండల కేంద్రమైన దేవనకొండలో ఎఫ్ఆర్ హైస్కూల్ నందు భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో ముఖ్యఅతిథులుగా ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప,కరస్పాండెంట్ పి రఘునాథ్‌లు పాల్గొన్నారు. తదనంతరం విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు గోపాల్,స్రవంతి,ప్రకాష్,శ్రావణి,పాండురంగడు,రంగస్వామి, తారామణి,దేవి,మహేశ్వరి, నాగలక్ష్మి,నాగవేణి,హేమలత,గ్రీష్మ,నాగలక్ష్మి,సునీత,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

